

దేవరకొండ ధర్నా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీందర్ కుమార్, ప్రజాప్రతినిధులు

ప్రజలను దోచుకునేందుకు ఎల్ ఆర్ఎస్

- దేవరకొండ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), మార్చి 6: విపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్) వద్దన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల్ని దోచుకునేందుకు ఎల్ఆర్ఎస్‌కు డబ్బులు వసూలు చేస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆరోపించారు.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ బస్టాండ్ వద్ద బుధవారం నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్ ఆర్ఎస్ పేరుతో ప్రజల నుంచి రూ.20 వేల కోట్లు దోచుకోవడానికి కాంగ్రెస్ పన్నాగం పడిందని విమర్శించారు. గతంలో భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ మాటతప్పిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎందుకు మౌనం వహించారని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ ఉచితమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరా మాట మార్చిందన్నారు. ఎల్ఆర్ఎస్‌పై గురువారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యానాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, రమావత్ దస్రూనాయక్, ముత్యాల సర్వయ్య, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముక్కమల బాలయ్య, విద్యాసాగర్‌రావు, లింగారెడ్డి, జనార్దన్‌రావు, ఉజ్జిని నరేందర్‌రావు, మేకల శ్రీనివాస్‌యాదవ్, మోహన్, శంకర్‌నాయక్, అంజిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంతరావు, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తులసిరాం, రాఘవాచారి, ప్రభాకర్‌రావు, నర్సింహ, కుంభం నరేశ్, వెంకటయ్య, ఇలియాస్, సత్తార్, జానీబాబా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి

మునుగోడు: ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిత్రంలో పాల్వాయి స్రవంతి

మునుగోడు, మార్చి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం విపక్షంతో ఉన్నప్పుడూ డిమాండ్ చేసిన విధంగా ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలో నియోజక వర్గానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికల ముందు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రాగానే ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉప మఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క మాటలను గుర్తు చేశారు.ఎల్ఆర్ఎస్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారం మోపాలని చూస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు,మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యకార్యకర్తలుపాల్గొన్నారు.

చెర్వుగట్టు శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం, నాయకులు

నార్కట్‌పల్లి, మార్చి 6 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే వే ముల వీరేశం బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి ఈఓ నవీన్, అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, నాయకులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించాలి :ఆర్డీఓ

రామగిరి : పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని నల్లగొండ ఆర్డీఓ రవి సూచించారు. పానగల్‌లో దేవాలయ ప్రాంగణంలోని బుధవారం సాయంత్రం నిర్వహించిన సన్నాహక సమావేశం, ఉత్సవాల కరపత్రాల ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

కావలెను

సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాల నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వైట్ వాచ్‌మెన్ స్వీపింగ్ స్కావెంజర్ పనిచేయుటకు (01) మగవారికి మాత్రమే ఆహ్వానించడం జరుగుతుంది. అర్హతలు: 42 years to 45, 7th class pass. చదవడం మరియు రాయడం వచ్చి ఉండాలి. Physical fitness. గరిడేపల్లి.. మండలం వాళ్కి ప్రాధాన్యత ఇవ్వబడును. Date:07/03/2024 నుండి 09/03/2024 ఆఫీస్ వేళలు 10am to 4pm. అడ్రస్: శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీ. కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్, సూర్యాపేట. సెల్ నెం.6301665488.
NLG-

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన శ్రతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసినదిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	తుంగతుర్తి: 9182777638

ఎల్ ఆర్ఎస్‌పై భట్టి మాటలు వట్టివే..

- గతంలో కోర్టుకెళ్లిన కోమటిరెడ్డి.. ఇప్పుడు ఏ బార్‌లో తాగిపడుకున్నావ్
- నాడు అబద్ధాలు చెప్పి నేడు 20 వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ కుట్ర
- బీఆర్ఎస్ ధర్నాలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాలరెడ్డి

నల్లగొండ ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 6: నాడు ఎల్ఆర్ఎస్‌పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు మాట్లాడిన మాటలు..వట్టి మాటలయ్యాయని, మంత్రి ఉత్తమ్‌కుమార్ ముచ్చట..ఉత్తదైందని, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బార్‌కు వెళ్లడమే తెలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. గతంలో ఎల్ఆర్ఎస్‌పై కోర్టుకు వెళ్లారని..నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల దోపిడీకి కుట్ర చేస్తుంటే పట్టించుకోకుండా ఏ బార్‌లో తాగి పడుకున్నావ్ అని వారు ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌లో ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌పై మాట మార్చిన కాంగ్రెస్‌ను బొందపెట్టాలని ప్రజలు అనుకుంటున్నారని.. ఇక కాంగ్రెస్‌కు గోరి కట్టే సమయం ఆసన్నమైందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ కట్టవద్దని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచితంగా చేస్తామని మాట ఇచ్చి ఇవ్వాల దోచుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని అయన డిమాండ్ చేశారు. అనంతరం కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ ఈ రోజు పన్నుల రూపంలో ప్రజల నడ్డి విరిచే కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో సాగు, తాగు నీళ్ల కోసం రోడ్లపై ధర్నాలు చేసే పాత రోజులు వచ్చాయన్నారు. బంగారం లాంటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని మాయ మాటలు నమ్మి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఎల్ఆర్ఎస్ వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2.54 లక్షల మంది బాధితులు బాధ పడుతున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్‌లో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, కటికం సత్తయ్య గౌడ్, కనగల్ ఎంపీపీ కరీంపాషా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, పార్టీ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మండల సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, శ్రీనివాస్, మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిరంజన్ వలీ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జమాలుద్దీన్, ఫరీద్, యామ దయాకర్, మైనం శ్రీనివాస్, నార బోయిన భిక్షం, పెరిక ఉమామహేశ్వర్, కౌన్సిలర్లు యామ కవితాదయాకర్, మారగోని గణేశ్, సందినేని జనార్దన్ రావు, తిప్పర్తి, నల్లగొండ కనగల్ మండలాధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట రెడ్డి. ఎంపీటీసీలు సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, దొంతం ఇంద్రసేనరెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య,తవిటి కృష్ణ, బడుపుల శంకర్, వనపర్తి నాగేశ్వర్‌రావు, గాలి రాధిక, కంచర్ల విజయ పాల్గొన్నారు.

పర్వతారోహకురాలు మన్వితకు సన్మానం

మన్వితకు పురస్కారం అందజేస్తున్న గవర్నర్ తమిళిసై

భువనగిరి అర్బన్, మార్చి 6 : శామీర్‌పేట సమీపంలోని బిట్స్ పిలానీ కళాశాలలో ఉమెన్స్ డే సందర్భంగా బుధవారం రాచకొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా పురస్కారాల అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణానికి చెందిన పర్వతారోహకురాలు పడమటి మన్వితారెడ్డి గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ సన్మానించి పురస్కారం అందజేశారు.

జాతీయ హాకీ పోటీలకు కల్పన

చిట్యాల, మార్చి 6 : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి కల్పన జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. ఫిబ్రవరిలో వనపర్తిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. దాంతో ఈనెల 13 నుంచి 22 వరకు పూణేలో జరుగనున్న జాతీయ స్థాయి హాకీ పోటీలకు జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూతురు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇమామ్ కరీమ్ తెలిపారు. కల్పన ఎంపిక పట్ల ఉరుమడ్ల గ్రామస్తులు, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- దేవరకొండ మండల సమావేశంలో ఎమ్మెల్యే బాలూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండరూరల్, మార్చి 6: గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నీటి సరఫరా అందించే బోర్లు గుర్తించి, మరమ్మతు చేసేంది ఉంటే వెంటనే అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి, డీఎల్‌పీఓ మోహన్‌రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలపై భారం మోపేందుకు కాంగ్రెస్ కుట్ర



నకిరేకల్ :ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన మున్సిపల్ వైర్మన్ శ్రీనివాస్, జడ్పీటీసీలు ధనలక్ష్మి, బలరాం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, మార్చి 6 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై చార్జీలు ఎత్తి వేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ కాంగ్రెస్ ద్వంద వైఖరిని నిరసిస్తూ నకిరేకల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20 వేల కోట్ల వరకూ భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. వచ్చేది తమ ప్రభుత్వమేనని, ఎల్ఆర్ఎస్ ను రద్దు చేస్తామని, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నాయకులు మాట మారస్తున్నారని ఆరోపించారు. ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలు, 6 గ్యారెంటీలను ఇచ్చారని, కానీ బీఆర్ఎస్ అమలుచేసిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మీ నగేశ్ గౌడ్, తరాల బలరాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

'మహిళలు స్వశక్తితో ఉన్నత స్థితికి ఎదుగాలి'

నల్లగొండ సిటీ, మార్చి 6: మహిళలు స్వశక్తితో ఎదగాలని డాక్టర్ సుచరిత అన్నారు. మహిళ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రాత్రి ఆర్టీసీ డిపోలోని ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యాక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు లేనిది సృష్టి లేదన్నారు. అనంతరం ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు ఉద్యోగులకు ఆర్ఎం శ్రీదేవి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ మధవి, డిప్యూటీ ఆర్ఎం శివశంకర్, డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డి ,అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, పీఓ వెంకటేశ్ ఉన్నారు.

ఆర్టీసీ మహిళ సిబ్బందికి సన్మానం

మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని డిపోలో బుధవారం నిర్వహించిన మహిళా కండక్టర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎం పాల్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సంధ్యారాణి తో కలిసి ఆయన మా ట్లాడారు. అనంతరం మహిళా విభాగంలో డిపోకు అధిక ఆదాయాన్ని తెచ్చిన రమణ, సైదమ్మ, పుష్ప, ఆర్.వీ. లక్ష్మి, సెక్యూరిటి విభాగంలో జయలక్ష్మిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఎఫ్ యాదగిరి,ఆఫీస్ సూపరింటెండెంట్ యాదగిరి పాల్గొన్నారు.

కుక్కల దాడిలో పోట్టేళ్ల మృత్యువాత

గుర్రంపోడు,మార్చి 6: మండలంలోని సుల్తాన్‌పురం గ్రామంలో మంగళవారం రాత్రి మృగశిర సత్యనారాయణకు చెందిన గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో 20 గొర్రె పొట్టేళ్లు మృతి చెందగా మరో 20 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. సుమారు రూ.4 లక్షల నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపారు. సంఘటన స్థలాన్ని పశువైద్యాధికారి అశోక్ పరిశీలించారు.

రేషన్ బియ్యం పట్టివేత

చిట్యాల, మార్చి 6 : మండలంలోని వెల్మినేడు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు డిప్యూటీ తాసీల్దార్ లింగస్వామి తెలిపారు. బుధవారం గ్రామంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా బానోత్ శంకర్ కోళ్ల ఫారాలలో విక్రయించడానికి గ్రామంలో కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

వాడపల్లిలో 25 క్వింటాళ్లు

దామరచర్ల : మిర్యాలగూడ నుంచి ఆంధ్రాకు అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఈ రవి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ని దాచేపల్లికి టాటా ఏసీలో ఐదుగురు వ్యక్తులు రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకొన్నట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమో దు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'వ్యవసాయ కార్మికులకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించాలి'

చిట్యాల, మార్చి 6 : వ్యవసాయ కార్మికులందరికీ ఉచిత బీమా కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, గ్రామ అధ్యక్షుడు పులిపెల్లి లలిత పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శ్రమదానం

రామగిరి, మార్చి 6 : నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు బుధవారం స్వచ్ఛ కళాశాల కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, వలంటీర్లు కళాశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఎన్ఎస్ఎస్ పీఓలు డాక్టర్ నాగుల వేణు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి, కుంభం మధ్య గ్యాప్..!

- జిల్లాలో మరోసారి ఇద్దరి మధ్య దూరం
- పరోక్షంగా ఒప్పుకున్న మంత్రి కోమటిరెడ్డి
- కుంభం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని స్పష్టం
- ప్రెస్‌మీట్‌కు ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దూరం
- మున్సిపల్ చైర్మన్ ఎన్నికతోనే అంతరం..!
- గతంలోనూ ఇద్దరి మధ్య విభేదాలు

యాదాద్రి భువనగిరి, మార్చి 6 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ పార్టీలో మరోసారి విభేదాలు భగ్గుమంటున్నాయి. హస్తం పార్టీలో అంతర్గత కలహాలు బయటపడుతున్నాయి. రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మధ్య గ్యాప్ ఏర్పడింది. ఇదే విషయాన్ని మంత్రి పరోక్షంగా ఒప్పుకున్నారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి రెండు సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని మీడియా ప్రతినిధులకు చూపించారు. దాంతో ఇద్దరు మధ్య దూరంపై సర్వత్రా చర్చ నడిచింది.

కుంభం, ఆయన అనుచరులు దూరం..

జిల్లాలో వివిధ కార్యక్రమాల నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం భువనగిరికి వచ్చారు. మొదటగా వివేరా హోటల్‌కు చేరుకోగా అధికారులు, కొందరు కాంగ్రెస్ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంరతం అధికారులతో సమావేశమయ్యారు. కార్యకర్తలతో ముచ్చటించారు. ఆ తర్వాత మీడియా సమావేశం నిర్వహించారు. దీనికి విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కూడా హాజరయ్యారు. కానీ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాత్రం హాజరు కాలేదు. ఒక వేళ ఆయన బిజీ షెడ్యూల్‌తో రాలేదనకున్నా.. ఎమ్మెల్యే అనుచరులు ఒక్కరు కూడా అటువైపు కన్నెత్తి చూడలేదు. తాజాగా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన పోతంశెట్టి వెంకటేశ్వర్లు కూడా రాకపోవడం గమనార్హం. మరోవైపు మోత్కూరు చైర్మన్‌గా ఎన్నికైన కవిత మాత్రం హాజరు కావడం విశేషం.

నేనే ఫోన్ లిఫ్ట్ చేయలే..

ఇద్దరి మధ్య గ్యాప్‌పై విలేకరుల సమావేశంలో మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా మంత్రి పరోక్షంగా ఒప్పుకున్నారు. 'కుంభం పొద్దున్నుంచి రెండు సార్లు ఫోన్ చేసిండు.. నేనే లిఫ్ట్ చేయలేదు. సమస్యను భూతద్దంలో పెట్టి చూపించకండి' అంటూ చెప్పుకొచ్చారు. అయితే మిస్డ్ కాల్స్ తర్వాత మంత్రి తిరిగి కాల్ బ్యాక్ చేయలేదని, ఎమ్మెల్యే నుంచి కూడా మరోసారి కాల్ రాలేదని తెలుస్తున్నది. దీనిపై మీడియా సర్కిళ్లలో పెద్దఎత్తున చర్చ నడుస్తున్నది.

భువనగిరి చైర్మన్ ఎన్నికతోనేనా..?

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భువనగిరి ఎంపీగా పనిచేశారు. ఇక్కడ ఆయనకంటూ ఓ కేడర్ ఉంది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా పని చేస్తున్నారు. అయితే ఇటీవల భువనగిరి మున్సిపల్ చైర్మన్‌ను ఎన్నుకున్నారు. ఇక్కడే ఇద్దరి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తున్నది. మంత్రి తన అనుకూల వ్యక్తిని ప్రతిపాదించారని, ఎమ్మెల్యే మాత్రం మరొకరికి మద్దతుగా నిలిచారని, అందుకే ఇద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని ప్రచారం జరుగుతుంది.

గతంలోనూ విభేదాలు..

కాగా, గతంలోనూ ఇద్దరి మధ్య విభేదాలు నెలకొన్నాయి. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇద్దరి మధ్య వార్ తారాస్థాయికి చేరడంతో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేసి బీఆర్